క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ'

నల్లమాడ: నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని రెడ్డిపల్లిలో ఆదివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ తెలిపారు.

టింకర్ దుకాణంలో చోరీ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని టీవీఎస్ షోరూం వద్ద షెక్షా అనే వ్యక్తికి చెందిన టింకర్ షాపులో చోరీ జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి దుండగులు దుకాణం వెనుకవైపు రేకు తొలగించి లోపలకు చొరబడి రూ.70వేల విలువ చేసే సామగ్రిని చోరీచేశారు. శనివారం ఉదయం ఈఘటన వెలుగు చూసిందని యజమాని షెక్షా తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దొంగల కోసం గాలింపు చేపట్టారు.

ఆధార్ సేవలు ప్రారంభం



ఆధార్ సేవలను ప్రారంభిస్తున్న ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డి గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు సేవలను శనివారం ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి ప్రారంభించారు. బయోమెట్రిక్ అప్‌డేట్, ఫోన్ నంబర్ లింక్, పేర్లలో మార్పులు, పుట్టినతేదీలో తప్పులు సరిచేయడం, అడ్రస్ మార్పు, చిన్నపిల్లలకు ఆధార్ మంజూరు చేయడం తదితర సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

రేపు ఓబుళంపల్లిలో ప్రత్యేక ఆధార్ నమోదు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ఓబుళంపల్లి సమయంలో సోమవారం ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అశోక్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వృద్ధుడు అదృశ్యంపై ఫిర్యాదు



అశ్వర్థప్ప

ధర్మవరం అర్బన్: సోమందేపల్లికి చెందిన అశ్వర్థప్ప అదృశ్యమైనట్లు మేనల్లుడు సోము టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. సంక్రాంతి పండుగకు ధర్మవరంలోని కొత్తపేటలో ఉన్న మేనల్లుడి ఇంటికి వచ్చిన ఆయన ఈనెల 18 నుంచి కనిపించలేదు వృద్ధుడు కనిపిస్తే 8919336932 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

తాడిమర్రి: మండల కేంద్రానికి చెందిన డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైంది. ఆమె తల్లిదండ్రులు శనివారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ లక్ష్మీనారాయణ విచారణ చేపట్టారు.

నల్లమాడ: మండలంలోని ఓ గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలిక శుక్రవారం ఇంటినుంచి వెళ్లి అదృశ్యమైందని, ఈమేరకు బాలిక తండ్రి ఫిర్యాదు చేశాడని ఎస్‌ఐ వలీబాషా తెలిపారు.

ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం రేపు

నల్లచెరువు: మండల పరిధిలోని పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రామాంజినేయులు శనివారం తెలిపారు. చైర్మన్‌గా దేవరింటి భాస్కర్‌రెడ్డి, సభ్యులుగా సూర్యనారాయణ, జీ.గోవిందురెడ్డి, కొమ్మినేని ఆంజనేయదాస్, పీ. అంజినమ్మ, యూ.జానకి, ఎం. అరుణమ్మ, ఎస్. ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

రేపు కంటివైద్య శిబిరం

తాడిమర్రి: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి మహేంద్రనాథ్ శనివారం తెలిపారు. మండలంలోని గ్రామ సచివాలయాల్లో కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి, వృద్ధులకు కంటి పరీక్షలు చేస్తామన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కర్నూలులో ఆపరేషన్లు చేసి ఆదేరోజు తాడిమర్రి తీసుకువచ్చి వదులు తామన్నారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలు తీసుకుని ఉదయం 9 గంటలకు ఆసుపత్రికి రావాలన్నారు.

గ్రహణమొర్రి బాధితులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు: ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రహణ మొర్రికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. హైదరాబాద్‌లోని బసవ తారకంఆస్పత్రి వైద్యులు ముకుందారెడ్డి, జోషి అలెస్కో, ఆనంద్‌బాబు 30 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 6 మందిని సర్జరీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. హెచ్ఎం చెన్నక్రిష్ణారెడ్డి, 11 మంది ఐఈఆర్‌పిలు పాల్గొన్నారు.

ఖాద్రీశునికి విశేష పూజలు

కదిరి టౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, చిత్తూరు, కడప జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి శ్రీఖాద్రీశుని దర్శించుకున్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుంటాం

- మనసులో మాట వెల్లడించిన లబ్ధిదారులు
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: పేదల అభ్యున్నతికి శ్రమిస్తున్న సీఎం జగనన్నను మళ్లీ గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేస్తామని మండల పరిధిలోని వెలిచలమల సచివాలయ పరిధిలోని గోపాలపురం, ఎగువపల్లి, జోగివారిపల్లి, వెలిచలమల, కేకే తండా, ఎస్‌కే తండా, రామాపురం తండావాసులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించినప్పుడు లబ్ధిదారులు పైవిధంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. సీసీ రోడ్లు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు, సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలని పలువురు కోరారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేరవేస్తోందన్నారు. సీఎం వైఎస్ జగనన్నకు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

బాధితులకు పరామర్శ: వివిధ ప్రమాదాల్లో గాయపడిన ఎస్‌కే తండాకు చెందిన వి.తిరుపాల్‌నాయక్, రామాపురం తండాకు చెందిన వలంటీర్ పీరూనాయక్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. వడ్డిపల్లి సమీపంలో వేమయ్య అనే రైతు పొలంలో మోటరును ఎమ్మెల్యే ఆన్ చేసి జలహారతి పట్టారు. వెలిచలమల ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టిన నాడు–నేడు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఎంపీపీ ఈటెరాము, వైస్ ఎంపీపీ సంపూర్ణ, సర్పంచ్ జమునమ్మ, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ రవినాయక్, ఎంపీటీసీలు తిమ్మారెడ్డి, కొత్త రంగారెడ్డి, సర్పంచులు నాగమునీశ్వరనాయుడు, వెంకటేశు, కదిరి జెడ్పీటీసీ రాధాబాయి, ఆర్బీకే చైర్మన్ ఆదినారాయణరెడ్డి, యూత్ కన్వీనర్ వేణుగోపాల్‌యాదవ్, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌నాయక్, గోవిందునాయక్, గంగిరెడ్డి, రామసుబ్బారెడ్డి, తిరుమలనాయుడు, అంజి, ఈశ్వర్‌రెడ్డి, హరిహరప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు గడప గడపకూ..

ఎన్‌పీకుంట: ధనియానిచెరువు సచివాలయ పరిధిలో సోమవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది.

జగనన్నకే మా ఓటు



పేదలకు కొండంత అండగా నిలిచిన జగనన్నకే ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటాం. నా కుటుంబానికి ప్రభుత్వం నుంచి జగనన్న వసతి దీవెన కింద రూ.45,700, జగనన్న విద్యాదీవెన కింద రూ.3,64,450, వైఎస్సార్ పంటల బీమా కింద రూ.19,278, వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.40,500, జగనన్న అమ్మ ఒడి కింద రూ.14000 కలిపి మొత్తం రూ.4,83,928 లబ్ధి చేకూరింది. మా లాంటి పేదవారికి ఆర్థిక చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న చల్లగా ఉండాలి.

పి.క్రిష్ణమ్మ, గోపాలపురం

ఇన్ని పథకాలు ఎప్పుడూ చూడలేదప్పా



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారుల సంతోషం
- జగనన్నకు అండగా ఉందాం
- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: ఒక్కో ఇంటికి కనీసం నాలుగైదు సంక్షేమ పథకాలను గతంలో ఏ ప్రభుత్వమూ అందించలేదు... ఇన్ని పథకాలు అందించడం సీఎం వైఎస్ జగనన్నకే సాధ్యమైందంటూ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాతబత్తలపల్లి సచివాలయం పరిధిలోని ఎన్.ఎనుమలవారిపల్లి, రెడ్డిపల్లి సచివాలయ పరిధిలోని తిప్పయ్యగారిపల్లిలో శనివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, వాటి వల్ల ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించగా లబ్ధిదారులు పైవిధంగా స్పందించారు. అనంతరం సమస్యలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో కులమత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ ఎనుమలవారిపల్లి సమీపాన రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న జగనన్నకు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎస్.రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, పాతబత్తలపల్లి, రెడ్డిపల్లి గ్రామాల సర్పంచ్‌లు మాసే రెడ్డెమ్మ, ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, ఆయా గ్రామాల నాయకులు నరసింహమూర్తి, రంగప్ప, రామప్ప, చిల్లా రెడ్డిశేఖర్, గోవిందరెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జగనన్న మేలు ఎన్నటికీ మరువలేను



కిలారి జయచంద్ర

ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కిలారి జయచంద్ర, టీడీపీ మద్దతుదారుడు. నల్లమాడ మండలం నల్లగొండ ఎనుమలవారిపల్లి గ్రామం. ఈయన కుటుంబానికి జగనన్న విద్యాదీవెన కింద రూ.2,49,000, వైఎస్సార్ రైతు భరోసా రూ.38,500, జగనన్న అమ్మ ఒడి కింద రూ.29 వేలు, వైఎస్సార్ పంటల బీమా ద్వారా రూ.24,876, జగనన్న వసతి దీవెన కింద రూ.20వేలు, వైఎస్సార్ చేయూత కింద రూ.18,750, వైఎస్సార్ సున్నా వడ్డీ (రైతులు)కింద రూ.5,227, వైఎస్సార్ సున్నా వడ్డీ (డ్వాక్రా)కింద రూ.2,991, వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.2,130 కలిపి మొత్తంగా రూ.3,91,474 లబ్ధి చేకూరింది. జగనన్న మేలు ఎప్పటికీ మర్చిపోలేనని రైతు జయచంద్ర తెలిపారు.

26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లపై నిషేధం

ధర్మవరం: ప్లాస్టిక్ ఫ్లెక్సీలు,బ్యానర్లు పూర్తిగా నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన ఫ్లెక్సీలు, బ్యానర్ల తయారీదారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ఫ్లెక్సీలు, బ్యానర్ల తయారీని నిలిపివేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: కదిరి పురపాలక నగర పంచాయతీలో ఈ నెల 26వ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ, బ్యానర్లు పూర్తిగా నిషేధించినట్లు కదిరి మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు శనివారం తెలిపారు. కాటన్ బట్టతో తయారు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ మాత్రమే ఉపయోగించి పర్యావరణాన్ని సంరక్షించుకోవాలన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మవాండ్లపల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం ఎంపీడీఓ సుధామణి తనిఖీ చేశారు. కూలీల హాజరును పరిశీలించారు. అనంతరం కదిరి కొండ వద్ద జరుగుతున్న ట్రెంచ్ పనులను, కూలీల మస్టర్లను పరిశీలించారు. ఏపీఓ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

28న రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు



లక్ష్మీచెన్నకేశవస్వామి

ధర్మవరం అర్బన్: పట్టణంలో కొలువైన లక్ష్మీచెన్నకేశవ స్వామికి రథసప్తమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దాసెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం వివరాలు వెల్లడించారు. తిరుమల తరహాలో ఈనెల 28వ తేదిన రథసప్తమి వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. ఒకేరోజు ఏడు వాహనాల్లో లక్ష్మీ చెన్నకేశవస్వామి పురవీధుల్లో ఊరేగనున్నారన్నారు. 28న ఉదయం 6 నుంచి 7గంటల వరకు సూర్యప్రభ వాహనం, 8 నుంచి 9గంటల వరకు శేష వాహనం, 10 నుంచి 11 గంటల వరకు గరుడ వాహనం, 12 నుంచి 1గంట వరకు హనుమంతవాహనం, 3 నుంచి 4 వరకు కల్పవృక్ష వాహనం, 5 నుంచి 6గంటల వరకు సర్వభూపాల వాహనం, 7 నుంచి 8గంటల వరకు చంద్రప్రభ వాహనాలపై లక్ష్మీచెన్నకేశవ స్వామి పురవీధుల్లో ఊరేగనున్నారని తెలిపారు. పలు సర్కిళ్లలో హారతి కోసం ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆలయ కమిటీ డైరెక్టర్లు అజంతా కృష్ణ, బండ్లపల్లి రంగనాథ్, అశ్వర్థనారాయణ, అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పొరాళ్ల పుల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం



కొక్కంటిక్రాస్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రాంభూపాల్, ఎంవీఐ వరప్రసాద్



ముదిగుబ్బ: వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శరత్‌చంద్ర

తనకల్లు: రోడ్డు నియమాలను పాటిస్తే వాహనదారులు సురక్షితంగా గమ్యాలకు చేరుకోవచ్చని ఎస్‌ఐ రాంభూపాల్, ఎంవీఐ వరప్రసాద్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం కొక్కంటిక్రాస్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. వాహనాలకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నల్లచెరువు: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఎస్‌ఐ వరలక్ష్మీ, ఎంవీఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ చేశారు. అతి వేగం ప్రమాదకరమని, వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు ఖాజా, సిబ్బంది పాల్గొన్నారు.

ఓడీ చెరువు: స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవీఐ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోపి, వాహనదారులు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: వాహన దారులు రహదారుల నిబంధనలను తప్పక పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పట్నం ఎస్‌ఐ శరత్ చంద్ర సూచించారు. శనివారం ఆయన ఆటో డ్రైవర్ల, వాహన డ్రైవర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు

సీసీ రోడ్లు నాణ్యతగా ఉండాలి

తనకల్లు: సీసీ రోడ్ల నిర్మాణంలో రాజీ పడొద్దని ఎంపీడీఓ పూల నరసింహులు అన్నారు. కొక్కంటిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొక్కంటి, డీసీ పల్లి, రాచినేపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు వేయిస్తున్నామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పనుల నాణ్యతలను రిశీలించాలని ఆదేశించారు. సర్పంచ్ నాగరాజు, ఈసీ శ్రీనివాసులరెడ్డి, టీఏ రామాంజినేయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కుళ్లాయినాయక్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



గృహ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ పోలప్ప, ఎంపీటీసీ గంగులప్ప

ఓడీ చెరువు: జగనన్న లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ పోలప్ప హౌసింగ్ అధికారులకు సూచించారు. జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ హరిప్రకాష్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. చౌడేపల్లి, సున్నంపల్లి, మహ్మదాబాద్ క్రాస్, మలకవారిపల్లి గ్రామాలకు చెందిన 60 మంది గృహ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలతో పాటు సిమెంట్ అందజేశారు. విలేజ్ సహాయక ఇంజినీర్ జ్యోతి, ఎంపీటీసీ గంగులప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మలక అశ్వర్థరెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించండి

- జిల్లా అగ్రిబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి



ఆర్‌బీకేవద్ద రమణారెడ్డి తదితరులు

కొత్తచెరువు: ఆర్‌బీకే సిబ్బంది రైతులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అగ్రి బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి సూచించారు. మండలంలోని మీర్జాపురం ఆర్‌బీకేలో శనివారం ఆయన స్థానిక రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఎరువులు, పురుగుల మందులు, డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉంటాయని, రైతులు వినియోగించుకోవాలన్నారు. ఉత్తమ దిగుబడుల సాధనకు రైతులకు సలహాలు ఇవ్వాలని ఆర్‌బీకే సిబ్బందికి సూచించారు. మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ప్రమీల, సింగిల్ విండో అధ్యక్షుడు పోతిరెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి, సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, అగ్రిబోర్డు మెంబర్ కేశవరెడ్డి, ఏఈఓఓ ఉపేంద్ర రెడ్డి, అశ్విని పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యం లాభదాయకం



కొబ్బరి మొక్క నాటుతున్న హెలోసా జెనీవాలా

తలుపుల: ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభదాయకమని న్యూజిలాండ్‌లోని మాస్టర్స్ ఇన్ ఆసియన్ స్టూడెంట్స్ యూనివర్శిటీ ఆఫ్ జెనీవాకు చెందిన హెలోసె జెనీవాలా అన్నారు. గొల్లపల్లితండాలో సేవాలాల్ ప్రకృతి వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతులు సాగు చేస్తున్న పంటలను శనివారం ఆమె పరిశీలించారు. అనంతరం రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. ప్రకృతి సేద్యంతో భూమి కలుషితం కాదని, మంచి దిగుబడులు సాధించవచ్చని రసాయనాలు లేని ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల గురించి ఆరా తీస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి శనివారం మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓంకారేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



విశేష పూజలందుకుంటున్న ఓంకారేశ్వరుడు

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వర స్వామి ఆలయ నాల్గొవ వార్షికోత్సవం, మాఘ మాస మహోత్సవాలను ఆదివారం నుంచి ఈనెల 24 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ 22న గంగపూజ, గణపతిపూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, హోమాలు. 23న రుద్రాభిషేకాలు, రుద్రహోమం, మన్యుసూక్త హోమం, 24వ తేదీ మంగళవారం షోడషోపచారపూజ, గణపతి, నవగ్రహ హోమం, శివపార్వతుల కళ్యాణోత్సవం, గ్రామోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వారసత్వంగా వచ్చిన భూములపై అసత్య కథనాలా?



మాట్లాడుతున్న గోపాలకృష్ణ, శ్రీనివాస్

ధర్మవరం: తమకు వారసత్వంగా వచ్చిన భూములను మొక్కల పెంపకానికి సిద్ధం చేస్తుంటే ఎల్లో మీడియా అసత్యకథనాలు ప్రచురించడం తగదని విశ్రాంత ఉద్యోగులు గోపాలకృష్ణ, శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడారు. రేగాటిపల్లిలో సర్వే నంబర్ 293, 294లో తమ మామ రామ సుబ్బయ్య, లేట్ శ్రీనివాసమూర్తిలకు 38. 26ఎకరాల పొలం ఉందన్నారు. 19 ఎకరాల్లో లేట్ శ్రీనివాసమూర్తి వారసులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. మరో యజమాని రామ సుబ్బయ్య వృద్ధాప్యంతో ఉండగా అల్లుల్లమైన తాము బీడు బారిన 19 ఎకరాలపొలాన్ని చదును చేసి మొక్కలు నాటేందుకు గ్రామంలోని ఇద్దరు రైతులకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అయితే కబ్జాలు జరుగుతున్నట్లు ఎల్లోమీడియా వార్తలు ప్రచురించడంతోపాటు మా భూములను ఇతర పార్టీల నాయకులకు ఆపాదించి, ప్రభుత్వంపై బురదజల్లే విధంగా వ్యవహరించడం మంచిదికాదన్నారు. భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయన్నారు. అసత్య కథనాలు ప్రచురిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

కదిరి అర్బన్: జనవిజ్ఞాన వేదిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మండల పరిధిలోని పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. కష్టపడి చదివి టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు నరసారెడ్డి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పరిశీలన



పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ నాగరాజు

పుట్టపర్తి: బుక్కపట్నం మండల పరిధిలోని జగనన్న లేఔట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను శనివారం హౌసింగ్ డీఈ నాగరాజు పరిశీలించారు. నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. మూడు బిల్లుల రూపంలోనే మొత్తం డబ్బు జమ చేస్తున్నామన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై దాడులను అరికట్టండి

ఓడీ చెరువు: గ్రామ సచివాలయ ఉద్యోగులపై జరుతున్న భౌతిక దాడులను అరికట్టాలని సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఎంపీడీఓ పోలప్పకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ నల్లమాడ మండలం యర్రవంకపల్లి సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ మురళిపై దాడికి పాల్పడ్డ వెంకటేష్‌నాయక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.